## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:301 | సోమవారం జూన్ 2 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఈ నెల 5న
## తెలంగాణ క్యాబినెట్ భేటీ

» అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, పంటలపై సమీక్ష
» రాజీవ్ యువ వికాసంపై కేబినెట్ తర్వాతే తుది నిర్ణయం
» ఉద్యోగుల సమస్యలపై క్యాబినెట్‌లో చర్చ
» ధాన్యం కొనుగోళ్లపై ఉత్తమ్ రెడ్డికి అభినందనలు
» సమావేశం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో
» ముఖ్య నేతలు పాల్గొన్నారు - భట్టి, ఉత్తమ్, పొంగులేటి, సీతక్క, దామోదర్



హైదరాబాద్
బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, పంటల సాగు సన్నద్ధతపైనా సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్షించారు. సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సీఎస్ పాల్గొన్నారు. ఈనెల 5న క్యాబినెట్ భేటీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దరఖాస్తుల పూర్తి పరిశీలన తర్వాతే రాజీవ్ యువ వికాసం అర్హులను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్‌లో చర్చించిన తర్వాతే రాజీవ్ యువ వికాసంపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఒక్క అనర్హుడికి కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరదదని సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ సీఎంకు ఇప్పటికే నివేదిక అందింది. నివేదికను సీఎం, మంత్రులకు భట్టి విక్రమార్క వివరించారు. ఉద్యోగుల సమస్యలపై కేబినెట్‌లో చర్చించాలని నిర్ణయించారు. ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించినందుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సీఎం, మంత్రులు అభినందనలు తెలిపారు.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.. 11 మందికి శౌర్య పతకం




హైదరాబాద్:
తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహెూన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు.

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

### భారత్‌కు రానున్న ప్రభాకర్‌రావు..!



2లో..

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న విశ్రాంత ఐపీఎస్ అధికారి టి.ప్రభాకర్‌రావు ఈ నెల 5న సిట్ విచారణకు హాజరవుతారని సమాచారం. ఆయన 14 నెలలుగా అమెరికాలోనే ఉన్నారు. ఇటీవల భారత్‌కు తిరిగిరావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో.. తిరిగి రానున్నారు. విచారణకు హాజరవుతానని సిట్‌కు ప్రభాకర్‌రావు తెలియజేసినట్లు సమాచారం.



మిగతాది 2లో

## ప్రకృతి వనరులు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే

హైదరాబాద్:
ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజలందరికి జీవించే హక్కు ఉందని.. కానీ కేంద్రం ప్రభుత్వం అందుకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. దేశంలో ఏ రకమైన హింసను కాంగ్రెస్ పార్టీ సమర్థించదని స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇటీవల జరిగిన మావోయిస్టుల ఎన్ కౌంటర్లపై ఆదివారం (జూన్ 1) రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని ఒక్క శాతం ధనికుల చేతుల్లో ప్రభుత్వాలు ఉండకూడదనేదే నక్సలిజం లక్ష్యమన్నారు.పటేల్, పట్వారి విధానాలతో దేశంలో నక్సలిజం పాత్ర క్రమ క్రమంగా పెరుగుతూ వస్తుందన్నారు. బీజేపీ హయాంలో అత్యధిక సంఖ్యలో మావోయిస్టులపై దాడులు చేసి హతమార్చారని అన్నారు. ప్రజా ఉద్యమాలలో ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప మావోయిస్టులు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ చర్యల్లో అసువులు బాశారని పేర్కొన్నారు.

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే టీఎంసీ నేతలపై చర్యలేవీ..?: పవన్ కల్యాణ్



### కోల్‌కతాలో ఇన్‌ఫ్లూయెన్సర్ అరెస్టుపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఇన్‌ఫ్లూయెన్సర్, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీని కోల్‌కతా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడే టీఎంసీ ఎంపీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సనాతన ధర్మంపై మాట్లాడిన వీడియోను పవన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ ఒక వీడియో పోస్టు చేసింది. తన మాటలు కొంత మందికి బాధ కలిగించేవిగా ఉన్నాయని గ్రహించిన ఆమె..

2లో..

# అబ్బే.. వాళ్లేమీ మారలేదు.. మారరు కూడా!

## 'వైకాపా' పైశాచికత్వంపై మంత్రి లోకేశ్ ఆగ్రహం

ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.




మిగతాది 2లో

# సంపాదకీయం

## మహానాడు 'ఆత్మ'కథ!



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించుకొని చనిపోయిన వారి ఆత్మలను ఆవాహన చేయొచ్చన్న మాట. తెలుగుదేశం పార్టీ మహానాడును చూసిన తరువాత ఈ సంగతి తెలిసి వచ్చింది. ఆవాహన చేసుకున్న ఆత్మలతో మన పుర్రెకు తోచిన విధంగా మాట్లాడించవచ్చు. చరిత్రను చెరిపేయవచ్చు. వక్రీక రించవచ్చు. నిజాలపై నీళ్లు చల్లవచ్చు. అసత్యాలకు ఆజ్యం పోయవచ్చు.మన మేధోజనిత స్క్రిప్టును చనిపోయిన వారి ఆత్మలతో చదివించవచ్చు. కొత్త పుంతలు తొక్కిన ఈ టెక్నాలజీ వాడకాన్ని చూసిన తర్వాత వింత వింత అనుమానాలు కలుగు తున్నాయి. ముందు ముందు మహాత్ముడి ఆత్మను ఆవాహన చేయించి గాడ్సేకు కితాబునిప్పించే రోజులు కూడా వస్తాయేమో! గాడ్సే భక్తులు పుట్టుకొస్తున్న కాలం కదా ఇది.మహానాడు వేదికపై స్క్రీన్ మీద కనిపించిన ఎన్టీఆర్ బొమ్మ విచిత్రంగా మాట్లాడుతుంది. తెలుగుదేశం పార్టీ ఆశయాలను తన తర్వాత చంద్రబాబు గొప్పగా కొనసాగిస్తున్నారట! హైదరా బాదుకు తాను సాంస్కృతిక వారధిగా నిలబడితే, చంద్రబాబు సాంకేతిక వారధిగా నిలిచిపోయారట! రెండు రూపాయలకు కిలో బియ్యంతో తాను పేదవారి కడుపు నింపితే, 'పి%-%4' పథకం తెచ్చి పేదరికాన్ని పారద్రోలేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారట! ఎన్టీఆర్ బొమ్మలోని కృత్రిమ ఆత్మ పలికిన పలుకులే ఇవి. ఎన్టీఆర్‌కు వారసుడు ఎవరో కూడా ఆత్మ తేల్చే సింది. తన వారసత్వానికి వన్నె తెస్తున్న లోకేష్‌ను 'భళా మన వడా' అని కూడా ఏఐ ఆత్మ ఆశీర్వదించింది.ఎన్టీఆర్ జీవించి ఉన్న రోజుల్లో ఒకసారి తన వారసునిగా బాలకృష్ణ పేరును ఆయన ప్రకటించిన సంగతి అప్పటి వారికి గుర్తుండే ఉంటుంది. మహానాడులో ఎన్టీఆర్ ఆత్మ ప్లేట్ మారు స్తుందని బాలయ్యకు ముందే తెలుసా? అందుకే ఈ కార్య క్రమానికి డుమ్మా కొట్టారా? మహానాడు కంటే అతి ముఖ్యమైన మరో కార్యంలో లగ్నమై ఉన్నందువల్ల కూడా రాకపోయి ఉండవచ్చు.ఒక్క బాలయ్యే కాదు... నందమూరి వంశాంకురాలేవీ ఈ జాతరలో కనిపించలేదని మీడియా రిపోర్టులు వెల్లడి స్తున్నాయి. ఈ మహానాడులో నారా వారసుడే చక్రం తిప్పు తారని అందరూ ఊహించిందే. కాకపోతే పార్టీని శాసించే స్థాయి తనదేనని ఆయనే స్వయంగా ప్రకటించుకుంటారని ఎవరూ ఊహించలేదు.పార్టీ కోసం లోకేష్ ఆరు శాసనాలను ప్రకటించారు. శాసనమంటే అందరూ శిరసా వహించవలసిందే కదా! ఆరు శాసనాల పేర్లు కూడా విచిత్రంగా ఉన్నాయి. సామాన్య కార్యకర్తలు ఆ పేర్ల భావాన్ని అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా ఒక ఎల్లో బుక్కును అచ్చేయవలసిన అవసరం రావచ్చు. సరిగ్గా 30 ఏళ్ళ కింద ఎన్టీఆర్‌కు చంద్రబాబు బృందం వెన్నుపోటు పొడిచి పార్టీని, ప్రభుత్వాన్ని లాగేసుకున్న సంగతి జగమెరిగిన చరిత్ర.మూడు దశాబ్దాల తర్వాత ఇప్పుడు ఆయన ఆత్మకు సైతం బాబు పార్టీ వెన్నుపోటు పొడవడం విస్మయానికి గురి చేస్తు న్నది. మరణానికి ముందు వివిధ ఇంటర్వ్యూలలో, ప్రెస్ మీట్ లలో చంద్రబాబు గురించి ఎన్టీఆర్ ఏమని మాట్లాడారో తెలి యని వారెవరు? తండ్రిని కారాగారంలో బంధించి, సోదరులను హతమార్చి సింహాసనాన్ని హస్తగతం చేసుకున్న ఔరంగజేబుతో చంద్ర బాబును ఎన్టీఆర్ పోల్చారు. తన దగ్గర వినయం నటిస్తూనే పథకం ప్రకారం గోతులు తవ్విన నమ్మకద్రోహిగా నిందించారు. చరిత్ర హీనుడు అతగాడని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై ఎన్టీఆర్ చేసిన విమర్శలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికీ అందుబాటులోనే ఉన్నాయి. అంతలోనే ఆయన ఆత్మ (అటువంటివి ఉంటాయని నమ్మితే) -న్న తీసుకున్నట్టు ఎలా చిత్రించగలిగారు? జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి పెద్దన్నగా ఉన్న పార్టీ వెయ్యేళ్ల భారత చరిత్రను తిరగరాసే పనిలో ఉన్నది. అదే స్ఫూర్తితో ఈ ముప్ఫయ్యేళ్ల ఆంధ్ర చరిత్రను బాబు కూటమి తిరగరాయాలని భావిస్తున్నదా? గూగుల్‌లో వెన్నుపోటు అనే అక్షరాలు టైప్ చేస్తే చంద్రబాబు బొమ్మ కనిపించని రోజు రావాలని ప్రయత్నిస్తున్నదా? ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే అది నిజమైపోతుందనే గోబెల్స్ సూత్రాన్ని గడచిన 30 ఏళ్లుగా చంద్రబాబు పార్టీ, ఎల్లో మీడియా బాగా ఒంట పట్టించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటినుంచే ప్రయత్నం చేస్తే ఇంకో పదేళ్లకో, ఇరవై ఏళ్లకో వెన్నుపోటు కథను బుట్టదాఖలు చేయవచ్చునే విశ్వాసంతో ఉన్నట్టు కనిపిస్తున్నది. అటువంటిదేమీ జరగలేదని, ఎన్టీఆర్ ప్రోద్బలంతోనే, ఆయన ఆశీర్వాదంతోనే చంద్రబాబు ఈ పవిత్ర కార్యాన్ని నెరవేర్చారని చెప్పే కొత్త పరిశోధనలు కూడా ఎల్లో మీడియా వెలువరించవచ్చు. అందుకు ఈ మహానాడులో నాంది పలికారనుకోవాలి.ఒక పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంలో జరుగుతున్న పార్టీ మహాసభల మీద ప్రజలకు కొంత ఆసక్తి ఉంటుంది. ఎన్నికల హామీల అమలుపై సమీక్ష ఉంటుందని, అమలు చేయలేకపోయిన అంశాలపై వివరణ ఉంటుందని, పరిపాలనా తీరుతెన్నులపై ఆడిట్ ఉంటుందని ఆశిస్తారు. విచిత్రంగా ఈ మహానాడులో ఇవేమీ జరగలేదు.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.. 11 మందికి శౌర్య పతకం

మొదటిపేజీ తరువాయి

ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

## అబ్బే.. వాళ్లేమీ మారలేదు.. మారరు కూడా!

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఇబ్రహీంపట్నంలో వైకాపా కార్యకర్తల పైశాచికత్వంపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించినా వాళ్ల తీరు మారలేదన్నారు. మాజీ మంత్రి ఇంట్లో శుభకార్యానికి వచ్చి.. వాళ్లు చేసిన పిచ్చి చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట శుభకార్యానికి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. ఆ మార్గంలో వెళ్తున్న ఓ బాలుడి సైకిల్ లాక్కుని దారుణంగా ప్రవర్తించారు. సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఓ పక్క ఆ పిల్లాడు ఏడుస్తున్నా పట్టించుకోకుండా దుశ్చర్యకు పాల్పడ్డారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు.

"అబ్బే.. వాళ్లేమీ మారలేదు..మారరు కూడా. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో.. ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పని చేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ.. నేటికీ.. ఎప్పటికీ అదో సైకో పార్టీ.. వాళ్లకి సైకో నాయకుడు! ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే టీఎంసీ నేతలపై చర్యలేవీ..?: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

దాన్ని తొలగించి, క్షమాపణలు కూడా చెప్పింది. పశ్చిమ బెంగాల్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి ఆమెపై చర్యలు తీసుకున్నారు. కానీ, సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ కోట్లాది మంది బాధకు కారణమైన అక్కడి నాయకులు, టీఎంసీ ఎంపీల సంగతి ఏంటి? వారి వ్యాఖ్యలకు క్షమాపణలు ఎక్కడ?వారిని ఎందుకు అరెస్టు చేయలేదు? దైవదూషణను ఎప్పుడూ ఖండించాలి. లౌకికవాదం రెండు వైపులా ఉండాలి. ఇది కొందరికి కవచం.. మరికొందరికి ఖడ్గం కాకూడదు. పశ్చిమ బెంగాల్ పోలీసులు అందరిపట్ల ఒకేలా వ్యవహరించాలి" అని పవన్ రాసుకొచ్చారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ఠ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో పోస్టు చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో వెంటనే తొలగించి క్షమాపణలు కోరింది. ఈక్రమంలోనే ఆమెపై పలు ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.

## దేశంలో 3,758కి చేరిన కొవిడ్ యాక్టివ్ కేసులు.. ఈ వైరస్‌పై WHO ఏం చెప్పిందంటే?



దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 1న ఉదయం 8గంటల వరకు దేశ వ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలోనే 1400 కేసులు ఉండగా.. మహారాష్ట్రలో 485, దిల్లీ 436, గుజరాత్ 320, పశ్చిమ బెంగాల్ 287, కర్ణాటక 238, ఆంధ్రప్రదేశ్23, తెలంగాణ 3 చొప్పున.. ఇలా పలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 3758 యాక్టివ్ కేసులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే, ఈ ఏడాది కొవిడ్ సంబంధిత మరణాలు 28కి చేరాయి.

డబ్ల్యూహెచ్‌వో ఏమందంటే?

కొవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతుండటంపై ప్రపంచ ఆరోగ్యసంస్థ (%ఔనూ%)ఇటీవల స్పందించింది. వ్యాప్తిలో ఉన్న ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 సబ్ వేరియంట్లను 'పర్యవేక్షణలో ఉన్న వేరియంట్లు'గా వర్గీకరించింది. పలు దేశాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ఎన్‌బీ.1.8.1 వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ల వ్యాప్తి, ఆస్పత్రుల్లో చేరికలు ఒకేసారి పెరుగుతున్నా.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని మే 23న పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

మరోవైపు, ఐసీఎంఆర్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల్లో జీనోమ్ సీక్వెన్సింగ్ నమూనాల ద్వారా ఈ కొత్త వేరియంట్లు ఒమిక్రాన్ జాతికి చెందిన ఉప రకాలుగా తేలింది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ శరవేగంగా విస్తరించడానికి ఒమిక్రాన్ కారణమన్న విషయం తెలిసిందే. అయితే, ఎల్ఎఫ్.1, ఎక్స్‌ఎఫ్‌జీ, జేఎన్. 1, ఎన్‌బీ. 1.8.1 వంటి వేరియంట్లను మన దేశంలో గుర్తించగా.. వీటిలో మొదటి మూడు వేరియెంట్లే ప్రబలంగా ఉన్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ రాజీవ్ బహల్ ఇటీవల తెలిపారు.

కొవిడ్ కేసుల పెరుగుదలపై ఇటీవల రాజీవ్ బెహల్ 'పీటీఐ'వార్తా సంస్థతో మాట్లాడుతూ.. తొలుత దక్షిణ భారతదేశం నుంచి నమోదైన కేసులు.. ఆ తర్వాత పశ్చిమం నుంచి, ఇప్పుడేమో ఉత్తర భారతం నుంచి వస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులన్నింటినీ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ద్వారా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఈ ఇన్‌ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందన్న ఆయన.. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. "ఎప్పుడైనా ఇన్ఫెక్షన్లు పెరిగితే.. మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వైరస్ వ్యాప్తి ఎంత మేరకు ఉంది అనేది మొదట చూడాలి. గతంలో కొవిడ్ 19 వచ్చినప్పుడు కేసులు రెండు రోజుల్లోనే రెట్టింపు కావడం మనం చూశాం. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక రెండోది, కొత్త వేరియంట్లు రోగనిరోధక శక్తిపై ఏమేరకు

## ప్రకృతి వనరులు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే

మొదటిపేజీ తరువాయి

కర్రెగుట్టలల్లో మావోయిస్టులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ పార్టీ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని తెలిపారు.

ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే నెపంతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై దాడులుగా చేయిస్తోందే తప్ప.. అక్కడ శాంతి భద్రతల సమస్యలు పెద్దగా లేవన్నారు. మావోయిస్టులపై గత కొద్ది రోజులుగా జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్య దేశంలో ఖండించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. కర్రెగుట్టల్లో భారీ ఆయుధాలతో చేస్తున్న నరమేధాన్ని అరికట్టి.. శాంతి చర్చలకు మావోయిస్టులకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత కేంద్రం ప్రభుత్వంపై ఉందని అన్నారు.సమాజంలో మావోయిస్టు పార్టీల మనుగడ ఉండాలని.. అప్పుడే దేశం సరైన మార్గంలో ముందుకు సాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల్లో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని అబాసుపాలు చేసిన నీచ చరిత్ర బీజేపీదని ఫైర్ అయ్యారు. సమాజంలో దేవుడు, మతం, కులం పేరుతో బీజేపీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

మొదటిపేజీ తరువాయి

మరోవైపు విచారణకు సహకరిస్తానంటూ సుప్రీంకోర్టుకు అండర్‌టేకింగ్ లేఖ ఇచ్చారు. వన్ టైం ఎంట్రీ పాస్‌పోర్టు అందిన వెంటనే భారత్‌కు రానున్నారు. పాస్‌పోర్టు అందిన మూడు రోజుల్లో రావాలని ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఆయన్ను ఆదేశించింది. ప్రభాకర్‌రావును విచారిస్తే కేసు కొలిక్కి రావొచ్చని దర్యాప్తు బృందం భావిస్తోంది.

## భద్రాచలం రామాలయం దగ్గర అన్యమత ప్రచారం



భద్రాద్రి రామాలయంలో అన్యమత ప్రచార వివాదం నెలకొంది. ఆలయ ప్రాంగణంలోని శేష వస్త్రాల విక్రయ దుకాణంలో అన్యమత ప్రచార సంచిలో పెట్టి వస్త్రాలు విక్రయించడం భక్తులను ఆందోళనకు గురి చేసింది. భక్తులు దైవ దర్శనానికి వచ్చినప్పుడు మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా సీతారాముల వారికి వస్త్రాలను సమర్పిస్తుంటారు. అయితే దుకాణ దారులు పట్టు వస్త్రాలను అన్యమత ప్రచార స్లోగన్ ముద్రించి ఉన్న కవర్లలో పెట్టి ఇవ్వడం కలకలం రేపుతోంది. భక్తుడి ఫిర్యాదుతో అన్యమత ప్రచారం వెలుగులోకి వచ్చింది.రామయ్య దర్శనానికి వచ్చిన గుంటూరుకు చెందిన భక్తులు రెండు చీరలను కొనుగోలు చేశారు. దుకాణంలో పని చేస్తున్న వారు వీటిని రెండు సంచుల్లో పెట్టి భక్తులకు అందించారు. కొద్దిసేపటి తర్వాత ఆ సంచులపై ఉన్న అన్యమత ప్రచార స్లోగన్ చూసి భక్తులు అవాక్కయ్యారు. ఇదేంటని అడిగితే దుకాణదారు నుంచి సరైన సమాధానం రాలేదని, దీంతో తమకు ఎదురైన చేదు అనుభవం గురించి ఆలయ అధికారికి ఫిర్యాదు చేసినట్టు భక్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఆలయ సిబ్బంది దుకాణాన్ని పరిశీలించి అక్కడ కొన్ని సంచులపై అన్యమత ప్రచార స్లోగన్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని అక్కడి నుంచి తీసేసినట్టు సమాచారం. ఆలయ ప్రాంగణంలో ఉన్న దుకాణాలపై ఆలయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అన్యమత ప్రచార సంచులను ఏదో ఒక రూపంలో భక్తులకు అంటగట్టి అపచారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యతులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మ బాబోయ్.. కొండెక్కిన కోడి.. కేజీ చికెన్ ధర ఎంత తెల్సా..?



నాన్ వెజ్ ప్రియులకు షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు కొండెక్కాయి. గత కొన్ని రోజులుగా చికెన్ ధరలు అమాంతం పెరిగిపోయాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖపట్నం వంటి నగరాల్లో కిలో చికెన్ ధర రూ. 260 నుంచి రూ. 280 మధ్య ఉంది. వారం రోజుల్లోనే ధర సుమారు 20-30 రూపాయలు పెరిగినట్లు చెబుతున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో ఈ ధరలు మరింతగా పెరిగాయని సమాచారం.దీంతో సండే చికెన్ తెద్దామని మార్కెట్‌కు వెళ్లిన వినియోగదారులు షాకవుతున్నారు. కోవిడ్-19 కేసులు మళ్లీ పెరుగుతుండటంతో, ప్రోటీన్ అవసరాల కోసం చికెన్, గుడ్లకు డిమాండ్ గణనీయంగా పెరిగినట్టు తెలుస్తోంది. శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపర్చుకునే ప్రయత్నంలో ప్రజలు చికెన్‌ను మరింతగా ప్రాధాన్యంగా తీసుకుంటున్నారు. ఈ డిమాండ్‌ను అడ్డుగా పెట్టుకుని కొంతమంది వ్యాపారులు ధరలను పెంచుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.బ్రాయిలర్ కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చులు, దాణా వ్యయాలు, రవాణా ఖర్చులు కూడా ఈ ధరల పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆదివారం రోజున, పలు చికెన్ షాపుల ముందు భారీ క్యూలు కనిపించాయి.కాగా రేట్లు పెరగడంతో ఆదివారం మెనూలో చికెన్‌ను భాగం చేసుకునే మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయినా, కొందరు ధరలపై దృష్టి పెట్టకుండా, అవసరాన్ని బట్టి కొనుగోలు చేస్తూనే ఉన్నారు.

# నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులు

● **సామాజిక కార్యకర్త వలస సుభాష్**

**జన సముద్రం న్యూస్, కోహెడ జూన్ 1:( కోహెడ (ప్రసాద రావు)**

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చిన్నప్పటినుండే తల్లిదండ్రులు పిల్లల్ని క్రమశిక్షణలో పెంచాలని సామాజిక కార్యకర్త వలస సుభాష్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ పట్టణంలో ఆదివారం అంతర్జాతీయ బాల దినోత్సవ సందర్భంగా పై విధంగా అన్నారు. చిన్నారి బాల బాలికలకు అంతర్జాతీయ బాలల దినోత్సవం శుభాకాంక్షలు ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వారన్నారు.



నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులని దేశ అభివృద్ధిలో నాది కావాలని ఆయన పేర్కొన్నారు. అలాంటి బాలల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వలస సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో బాలల హక్కుల ప్రజా వేదిక బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం బాల్యవివాల నిర్మూలన కోసం గత రెండు దశాబ్దాలుగా రాము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బాల్యంలో ఉన్న చిన్నారి పిల్లలకు పలక బలపంతో పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులు కోరారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఉన్నతమైన వ్యక్తుల తయారు కావడానికి నేటి విద్యార్థులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయవద్దని సెల్ ఫోన్లు ఎక్కువ చూడవద్దని విజ్ఞానం వికాసం ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు ఆలోచించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సమయస్ఫూర్తితో మెలగాలని మహనీయుల చరిత్ర పుస్తక పఠన చేయాలని విద్యార్థులు కోరారు.

# బండ సోమవారం గ్రామంలో శ్రీ అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

● **ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కటిక జంగయ్య**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.01) జనసముద్రం న్యూస్**

భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు శ్రీ అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్.బి మహేష్ ఎం డి,డిఎన్ బి,అనేస్తియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ కటిక జంగయ్య యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ



డాక్టర్ మహేష్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా అభయ హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో గ్రామ మరియు జిల్లాలో మంచి వైద్యం అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న డాక్టర్ మహేష్ కు అభినందనలు తెలిపారు.అనంతరం డాక్టర్ బి మహేష్ మాట్లాడుతూ నా సొంత గ్రామమైన బండ సోమారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా గ్రామ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని మరియు అతి తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందిస్తానని తెలిపారు.అవసరం ఉన్నవారికి ఉచిత మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూరుగు లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మాస అశోక్, బాలరాజు వంగపల్లి,సురేష్,పల్లపు రవి, సంతోష్ రెడ్డి, వెంకటేశం, డాక్టర్ బి.లవన్ కుమార్ డ్యూటీ డాక్టర్, ఆర్.శివకుమార్ ఐసియూ తెరపిస్ట్, సిస్టర్స్ అనిత, గీత, మేనేజర్స్ భాను ,శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 1 :(కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రెడ్డి సంఘం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈ బోనాల వేడుక జరిగింది. ప్రతి సంవత్సరం వర్షాకాలం ఆరంభంలో రోహిణి కార్తీ వెళ్ళగానే ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయ పరంపరలో భాగంగా ఆదివారం పెద్ద ఎత్తున మత్తడి పోచమ్మ తల్లికి బోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సకాలంలో వర్షాలు



కురిసి చెరువు పూర్తిగా నుండి మత్తడిదుమికి (అలుగు పారడం) పంట పొలాలు పచ్చగా సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది. రెడ్డి, ముదిరాజ వర్గాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను తలపై పెట్టుకుని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామంలోని చెరువు చివర ఉన్న మత్తడి వద్ద కొలువై ఉన్న మత్తడి పోచమ్మకు బోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ బోనాల వేడుక కార్యక్రమంలో రెడ్డి, ముదిరాజ్ సంఘం చెందిన నాయకులతో పాటు రెండు కులాలకు చెందిన వారు, వారి బంధువులు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందిబీఅందుకే ఆర్టికల్ 3 రాజ్యంగంలో పొందుపర్చడం జరిగిందిడా.బి.ఆర్.అంబేడ్కర్

● **ఈ ఆలోచన ఆధారంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది,ఎందుకంటే చిన్న రాష్ట్రాలు దేశ అభివృద్ధికి దోహదం చేస్తాయిఅరుణ్ కుమార్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.01) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 216వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా ఏరోలా శ్రీనివాస్ (జాతీయ వాలీబాల్ కోచ్ మరియు మాజీ వార్డ్ సభ్యుడు,ఎదులాబాద్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.శ్రీనివాస్ మట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందిస్తూ,అంబెడ్కర్ చేసిన ఉద్యమాలు మరియు భారత రాజ్యాంగ విషష్టతను ఇలా వివరించారు ప్రపంచ దేశాలలో ఎక్కడ లేని స్వేచ్ఛ,సమానత్వం,సావబ్రతత్వం కూడిన రాజ్యాంగాని భారతదేశ ప్రజలకి ఇచ్చిన ఘనత బాబాసాహెబ్ అంబెడ్కర్ కి మాత్రమే చెందుతుంది అని అన్నారు.బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం అయన చేసిన కృషిని గుర్తుచేస్తూ అంబెడ్కర్ నుంచి



యువకుల స్ఫూర్తిని పొంది గ్రామా గ్రామాన అజ్ఞానం వీడి జ్ఞానం వైపు నడవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఎర్పాటు అంబెడ్కర్ ముందు చూపుతోనే జరిగింది.చిన్న చిన్న రాష్ట్రాలతో భారత దేశం అభివృద్ధి చెంతుతుంది అని చేపిన అంబెడ్కర్ దూరదృష్టితో ఆర్టికల్ 3 రూపొందించారు, అసెంబ్లీ రాజ్యాంగ చర్చలో అందరు రాష్ట్రాల హక్కులు ఆయా రాష్ట్రాల శాసనసభకి కూడా ఇవ్వాలని తీర్మానించారు.కానీ అంబెడ్కర్ రాష్ట్రాల హక్కులు ఆయా రాష్ట్రలో శాసన సభలకి ఇస్తే ఆ రాష్ట్రము లో ఉన్న మెజారిటీ వర్గంగా ఉన్న ప్రజల మాత్రమే దాని అంగీకరిస్తారు కానీ మైనారిటీ ప్రజలుగా ఉన్న ప్రజలా హక్కులు కాలరాస్తారు అని చెప్పారు.అప్పుడు అంబెడ్కర్ వాదనతో అందరు ఏకీభవించి,అసెంబ్లీ రాజ్యాంగ



చర్చలో చిన్న రాష్ట్రాల ఎర్పాటు హక్కులు పార్లమెంట్ కి అధికారాలు ఇస్తూ ఆర్టికల్ 3 రూపొందించారు.ఆ రోజు అంబెడ్కర్ చేసిన ముందు చూపుతోనే ఈ రోజు తెలంగాణ కళ సాకారమైంది అని యమ్.అరుణ్ కుమార్(మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా-సమన్వయకర్త) అన్నారు.ఆదివారం రోజున సూక్తి లలిత్ చెప్పారు.నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు,జనం కోసం జీవిస్తే జనం లో నిల్చిపోతావు అని అంబెడ్కర్ మాటలు గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), కట్కూరి నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), రాందాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం,ఈ డబ్లూ ఎస్ కాలనీ), కె సత్యం, బి.నాగరాజ్, గంగారాం ఆంజనేయులు, టి.శ్రీరామ్, బాలనగరం గణేష్ గౌడ్, కృష్ణం రాజు, సి.నిఖిల్, ఈ.విష్ణు, అఖిల్, వివేక్, యాకేష్, లలిత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (జూన్ 2)**

రేపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరులోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉ.9:00 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కావున మాజీ ప్రజాప్రతినిధులు,తాండూరు పట్టణ మరియు ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, రోహిత్ అన్న అభిమానులు హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.




# రైతులు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి..!

● **తహసిల్దార్ సుధాకర్**

**కామేపల్లి, జనసముద్రం జూన్ 1:**



ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని భూభారతి చట్టం (2025) సంవత్సరంలో అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ జూన్ 3వ తారీకు నుండి కామేపల్లి మండలం పరిధిలో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరే ఇతర భూ సమస్యలు ఉన్నా వచ్చే ఈ రెవెన్యూ సదస్సులో రైతులు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ఉపనయన మహోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 1: (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం మందపల్లి గ్రామం లో దేశపతి కార్తికేయ శర్మ ఉపనయన ఆరంభ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రాహ్మణ వర్గ సంప్రదాయంలో భాగంగా మగ పిల్లలకు 8వ యేట నుండి ఉపనయన సంస్కారం చేయడంలో భాగంగా కీర్తిశేషులు దేశపతి మధుసూదన్ శర్మ- అంజలి దంపతుల కుమారుడు దేశపతి కార్తికేయ శర్మ ఉపనయన వేడుకల కార్యక్రమం సోమవారం జరుగనున్న ది. దీనిలో భాగంగా ఆదివారం రోజున గణపతి, గౌరీ పూజ, అంకురారోహణము, నాంది సప్తమాతృక, షోడశ మాతృక పూజలతో పాటు హోమాధి కార్యక్రమం నిర్వహించారు. ప్రాయశ్చిత్త కార్యక్రమాల్లో భాగంగా జాతకర్మ, నామకరణ, అన్నప్రాశన, చౌలం కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ బ్రహ్మభట్ల రాజశేఖర శర్మ వైదిక క నిర్వహణలో ఆరుగురు వేద పండితులు వేద మంత్రో చ్ఛారణాల మధ్య కార్యక్రమం కొనసాగింది. దేశపతి కిరణ్ కుమార్ శర్మ సరితా దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించగా బంధువులు, ఆప్తులు పాల్గొన్నారు

# జినుక రాములు ఈ మొక్కలో జీవించి ఉంటాడు........

● **హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న......**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 1**



మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామంలో సంఘమిత్ర సభ్యురాలు. వీణాధరి గారి నాన్న కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. పెద్ద కర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యన్ని ఇచ్చి వారి కుమారుడు.కూతురు వీణాధరి గార్లకు. హుండీలో షో మొక్కలు పెట్టీ బహుకరించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ. .... జినుల రాములు వారికి భౌతికంగా దూరమైన వారు ఈ మొక్కలో జీవించి ఉంటాడని అన్నారు.అంతరించి పోతున్న జీవ వైవిధ్యాన్ని రక్షించడం కోసం నేను నావంతుగా కృషి చేస్తూనే ప్రతి సందర్భంలో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నానని అన్నారు కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

# శాలిపేట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 విజేత జి ఆర్ వారియర్స్



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 1 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం శాలిపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 2 లో జి ఆర్ వారియర్స్ విక్టరీ వైపర్స్ రెండు జట్లు తలపడగా జి ఆర్ వారియర్స్ విజేతగా విక్టరీ వైపర్స్ రన్నర్ గా నిలిచారు. విక్టరీ వైపర్స్ కెప్టెన్ శశికాంత్ వైస్ కెప్టెన్ తిరుపతి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహ దారుధ్యానికి స్నేహ అనుభవం పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు.జిఆర్ వారియర్స్ కెప్టెన్ రవి, జట్టుకు 25వేల నగదు ట్రోఫీ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గారు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచయ్య, సత్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, పూలపల్లి యాదగిరి, స్వామి,ఆర్గనైజర్స్ వెంకట్, గురుపదం, నాగరాజ్, వేణు, తిరుపతి, రవిగౌడ్, రవి, శ్యామ్ కుమార్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పదవ తరగతి స్నేహితులు:

**జన సముద్రం న్యూస్ భీమారం జూన్ 1:**



భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు, 25 సంవత్సరాలు అవుతున్నందున ఆదివారం రోజున భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు, 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సందర్భంలో పాఠశాల లో చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని, ఆనందంగా గడిపారు, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య ప్రభాకర్, జగన్మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, సుధీర్, మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్యాంసుందర్, హైమావతి, పవన్, పూర్వ విద్యార్థులు, జలం పెల్లి తిరుపతి, సందనవేని మల్లేష్, గుడిమల్ల శ్రీనివాస్, తువ్వ రాజన్న, కొమ్ము రవి, కృపాకర్, రాజ్యలక్ష్మి, లావణ్య, రామలక్ష్మి, శ్రీలత, మాధవి పాల్గొన్నారు

## బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులకి ఆహ్వానం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.01)**
**జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ గ్రామంలో జరగబోయే బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డికి,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కి మరియు బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ కి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ లకు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం పత్రికను ఇచ్చి ఆహ్వానించిన అవుషాపూర్ కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కవాడి మాధవరెడ్డి,నాయకులు పన్నాల మల్లారెడ్డి,డొంకెని శంకర్ గౌడ్,మెడబోయిన జంగయ్య ముదిరాజ్,కొత్త జగదీష్ గుప్తా,ముద్దం మల్లేష్ యాదవ్,కందుకట్ల సందీప్ రెడ్డి,కవాడి వామన్ రెడ్డి,ఎలుసాని సురేష్ యాదవ్,కాసుల సుధాకర్ గౌడ్,కాసుల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బస్వాపుర్ ప్రాజక్ట్ లో ముంపుకు గురౌతున్న

- బి ఎన్ తిమ్మాపూర్ గ్రామం ఇండ్ల నష్ట పరిహారం ఆడించిన ఎమ్మెల్యే కుంభం..



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
లక్ష్మీ నృసింహసాగర్ బస్వాపుర్ ప్రాజక్ట్ లో ముంపుకు గురౌతున్న బి ఎన్ తిమ్మాపూర్ గ్రామం ఇండ్ల నష్ట పరిహారం గురించి గ్రామస్తులు చెప్పగానే తక్షణమే స్పందించి నష్టపరిహారం విడుదల చేయించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియచేసే వారీ చిత్ర పటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్. మాజీ సర్పంచ్ రావుల నందు. గ్రామశాఖ అధ్యక్షుడు పిన్నెం శ్రీశైలం. వర్కింక్ ప్రెసిడెంట్ అన్నేపు గణేష్. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగదేవి బాల్ రాజ్. తోటకురి రమేష్. ఉడత అశోక్. జిన్నా నర్సింహా. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోలి పింగల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.01)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
నల్లగొండ ముద్దుబిడ్డ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ వేడుకలో బద్దం వెంకట్ రెడ్డి,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి,కాసుల అజయ్ గౌడ్, (టోనీ) తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధారా నవీన్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.01)**
**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-**
మునుగోడు నియోజవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు సుదుగు శ్రీనివాస్ రెడ్డి ధార నవిన్,యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో వారి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.వారితోపాటు ఎషాబోయిన నవీన్,బబ్బి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ నినాదం సర్వే జనా సుఖినోభవంతు.

- ప్రపంచ బ్రాహ్మణ దినోత్సవ శుభాకాంక్షలు




**జన సముద్రం న్యూస్ జూన్ 1 బ్యూరో చీఫ్**
భారతీయ సనాతన సాంప్రదాయాలను మరియు భారతీయ సంస్కృతిని, మన వేద శాస్త్రాలు, పురాణ ఇతిహాసాలను సంరక్షించుటలో ప్రధాన భూమిక పోషిస్తూ మెజార్టీ శాతం ప్రజలను ఆ వైపుగా పయనించే విధంగా తమ వంతు బాధ్యత వహిస్తున్న బ్రాహ్మణ సమాజానికి. ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రపంచ బ్రాహ్మణ దినోత్సవ సందర్భంగా బ్రాహ్మణ సమాజానికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు తెలియజేశారు. భగవంతుని ఆశీర్వాదంతో సర్వ జనులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖంగా ఉండాలని వారు కోరారు

## నేడు ప్రజావాణి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రద్దు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.01)**
**జనసముద్రం న్యూస్ మేడ్చల్:-**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని జూన్ 2 సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరు గమనించాలని కలెక్టర్ కోరారు.

## బ్రహ్మంగారి గుడి నిర్మాణానికి అడ్డుగా అన్యమతస్తులు సంఘటితమై తిప్ప కొట్టాలని కుమార్ చారి పిలుపు



**జనసముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:**
మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామం బాలాజీ గార్డెన్ వెంచర్ లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి కొంత మంది అన్యమతస్తులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, మండల పరిధి దీని విశ్వకర్మ మనుమయ సంఘ సభ్యులులందరు సంఘటి తమె అన్య మతస్తుల కుట్రలను తిప్పికొట్టాలని అమీర్ పేట్ విశ్వకర్మ మనుమయ స్వర్ణకార సేవా సంఘం అధ్యక్షుడు వడ్ల కుమారాచారి,పిలుపు నిచ్చారు. ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రతేక పూజల అనంతరం. విశ్వకర్మ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మల సమావేశంలో ఆయన. మాట్లాడుతూ అమీర్ పేట్ సర్వేనెంబర్ 15,19,2425 26,27 1 నుండి 34,36 లో ఏర్పడిన వెంచర్ల 10శాతం భూమి గ్రామ పంచాయతోకి ఇన్నగా అట్టు స్థలంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయనిర్మాణం కోసం గ్రామ సభలో తీర్మాణాం చేసి భూమిని తమ సంఘానికి అప్పగించటం జరిగిందని వివరించారు. ఇదే స్థలంలో తమ పూర్వుల కాలంనుండి చిన్నగుడి ఉండగా గ్రామపంచా యతీ అనుమతితో సంవత్సరం క్రితం గుడిని కొత్తగా నిర్మించామని అన్నారు, బాలాజీ గార్డెన్ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొంతమంది అన్య మతస్తులు ఉద్దేశ పూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్న విషయాన్ని గ్రామస్తులు అందరు గమనించి తమకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఆలయ విస్తరణతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్ని అభివృద్ధి చేయడానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులందరు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనమయ సంఘత నాయకులు పసునూరి వెంకటేష్ చారి కమ్మరి శేఖర్,వడ్ల అంజచెయులు ఆలయ కమిటి అధ్యక్షులు పసునూరి కన కా చారి, వడ్ల మల్లేష్ చారి. కమ్మరి మహేష్ చారి అవుసలి రాజు. గ్రామ పెద్దలు బస్స శ్రీశైలంగాడ్ ,ఆవుల రఘుపతి, తిరుపతి ,మంచినీళ్ల శ్రీని వాస్ రాజు. నవీన్ కుమార్ రాజ్ కుమార్, సంఘం సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జిల్లా అంతట సామాజిక సేవా కార్యక్రమాలు
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమ సారధి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ కేక్ కట్ చేసి సామాజిక సేవా కార్యక్రమాలు పండ్ల పంపిణీ దేవాలయాల్లో పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పేదలకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పేద రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన రాజకీయ జీవితాన్ని పార్లమెంటులో ధారపోసి తెలంగాణ సాధించిన రథసారదని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్మికులు కర్షకులు రైతులు ఆపదల ఉన్న ప్రజలకు తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి అనేక ఆర్థిక సహాయాలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మానవతా వారిని అన్నారు. పార్లమెంటు సభ్యుడుగా భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా మునుగోడు ఎమ్మెల్యేగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమం కోసము నిరంతర కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత స్థానం కలగాలని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు జీవించాలని జిల్లా ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ సోమ రవీందర్ రెడ్డి, డాకూర్ ప్రకాష్ సుబ్బూర్ శ్రీనివాస్ రాజశేఖర్ జలతరాజు నరసింహ యాదవ్ డి డి కార్డు హరినాథ్ రెడ్డి జానీ కానుగంటి ప్రేమో కుమార్ తోట కుమార్ తోటకూర పాండు యాదవులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి(ఏ ఆర్ జి ఆర్) పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
నల్లగొండ ఉమ్మడి జిల్లా ముద్దు బిడ్డ, భువనగిరి మొదటి పార్లమెంట్ సభ్యులు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు రాజగోపాల్ రెడ్డి భువనగిరి ప్రథమ పార్లమెంట్ సభ్యునిగా శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నమ్మిన కార్యకర్తకు వెన్నంటి ఉండి ఆపద సమయంలో అన్నా అంటే నేనున్నానని ధైర్యం ఇచ్చే నిస్వార్థ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భవిష్యత్తులో ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో పదోన్నతి పొందాలని నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు తో కార్యకర్తలకు ఎప్పుడు సహకరించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఎండి ఇలియాస్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్, మహేందర్,ఎండి కరీం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుని పెండ్లి భరత్ ఊరేగింపుని అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలి-ప్రజా సంఘాల డిమాండ్



**జనసముద్రం ప్రతినిధి తాండూర్ (జూన్ 2)**
తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భరత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపుని అడ్డుకొని, దళితులపై దాడి చేసిన ఘటనపై నేడు బెల్కటూరు గ్రామాన్ని వ్యవసాయ,కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ హక్కుల పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్, పూలే సంఘం నాయకుల బృందం వెళ్లి బాధితున్ని పరామర్శించి వాస్తవాలు తెలుసుకోవడం జరిగింది.దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపును అడ్డుకొని, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చెసాయి.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తూరు. చంద్రయ్య మట్లాడుతు బెల్కటూర్ గ్రామంలో మే 18న దళిత కులానికి చెందిన నవీన్ కుమార్ వివాహం జరిగింది. అదే రోజు రాత్రి 9-00 గం సమయంలో ఆ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుంచి పెళ్లి భరత్ ఊరేగింపుని తీస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కొంత మంది అగ్రకుల పెత్తందార్లు పెళ్లి భరత్ ని అడ్డగించి తక్కువ కులానికి చెందిన మీరు మా అగ్రకుల వాడలో భరత్ తీస్తారా అని భరత్ ను అడ్డుకోని, కులం పేరుతో దూషించి,దాడి చేసిన అగ్రకుల దూరహంకారులను వెంటనే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి,కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 యెండ్లు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో,ప్రత్యేకంగా మన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం, సమానత్వం, 17 ప్రకారం కులవివక్ష నిషేదం, 21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ,జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలరాస్తున్న ప్రభుత్వం, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం అన్నారు.ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనం, దళితులపై దాడులు,దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి, నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.లేని యెడల రేపు దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద యెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జె. నరేష్, మానెప్ప, వెంకటేష్ గ్రామ యువకులు వినయ్ కుమార్, జె.వెంకటేష్ నవీన్ కుమార్, ఎం.అశోక్ ఎం. నవీన్ కుమార్, జి మధు,ఎం మహేష్, ఏం.బిచ్చప్ప, సైదులు తధీతరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా రేషన్ సరుకుల పంపిణీ నిర్వహిస్తున్న రేషన్ డీలర్లు





**జనసముద్రం న్యూస్ జూన్ 1 ఆదివారం దుర్గి (బ్యూరో)**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురు 0719028 చౌకధరల దుకాణం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. రేషన్ డీలర్స్ జడ రామారావు, జడ గురవయ్య అలాగే వారు మాట్లాడుతూ నెల మొదటి రోజు నుండి 15వ తారీకు వరకు ప్రతిష్టాత్మకంగా రేషన్ సరుకులు పంపిణీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు రేషన్ సరుకులు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులను అందజేస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ వరకు రేషన్ షాపుల్లో ద్వారా నిత్యవసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు. అలాగే రేషన్ సరుకుల పంపిణీ నిర్వహణ సజావుగా నడుస్తుందో లేదో తెలుసుకొనుటకు తెలుగుదేశం పార్టీ గ్రామ పెద్దలు విచ్చేశారు. అలాగే గ్రామ పెద్దలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని పేదల కష్టంలో నుంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేదల కష్టాలు చూడలేక స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ ఉన్నన్ని రోజులు నిరుపేదలు ఆకలి కడుపు నింపడానికి రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే చెందుతుందని పేద ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు కి మాత్రమే దక్కుతుందని వారు అన్నారు. పేద ప్రజలు అభివృద్ధి వైపు అడుగులు వేయటానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ సహాయ సహకారాలను అందజేస్తుందని ముటుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, రేషన్ డీలర్లు, ముటుకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాలా బాద్ కొత్త రేషన్ దుకాణం ప్రారంభం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 1 :**

ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాద్ గ్రామంలో ఆదివారం కొత్త రేషన్ దుకాణాల ను ఒంటిమిట్ట ఎంపీపీ నల్ల గొండు లక్ష్మీదేవి ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఇందులో భాగంగా అరవ కొండమ్మ దుకాణ యజమాని ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు గత ప్రభుత్వములో మూసేసి ఇంటింటికి అందిస్తామని 1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే జంక్షన్ లో వాహనం నెలకి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బంది పడడం జరిగింది. ఆ వాహనము ఎప్పుడు వస్తుందో తెలియక రోజులవారి పనులు మానుకొని చిరుద్యోగాలకు సెలవు పెట్టుకోవాల్సి వచ్చేది సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృతంలో ప్రభుత్వము పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమ బియ్యాన్ని అరికట్టాలనిఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది ఇందులో ఇందులో భాగంగా మల్కాట్ పల్లి రేషన్ దుకాణం ప్రారంభం కావడం జరిగింది ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు కుమారి శివారెడ్డి కె హరినాథ్ రెడ్డి సి వెంకట సుబ్బారెడ్డి కడప మౌలాలి సుంకేసుల చౌడయ్య సాలాబాద్ చౌడయ్య లక్ష్మిరెడ్డి ఏవిసుబ్బారెడ్డి కృష్ణారెడ్డి టి రామచంద్రారెడ్డి ఏసు చింత గింజల సుబ్రహ్మణ్యం షేక్ హుస్సేన్ పీ రా బొమ్మ శ్రీనివాసుల వీఆర్వో సునీత పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పైన, గ్రామ స్థాయిలో సమావేశము





**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 1 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం లో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ గ్రామ సర్పంచ్ అనుమతితో.. ఈరోజు ఉల్లగాడపాడు పంచాయతీ వివోలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక గ్రామ స్థాయిలో రైతులు మరియు మహిళా రైతులతో పెట్టడం జరిగినది... ఈ సమావేశానికి ఐ సి ఆర్ పి సుమలత, మరియు ఐసిఆర్పిలు హాజరడం జరిగినది. మహిళా రైతులు వివో ఏ ఎం.గంగాదేవి, మరియు ఎంఎస్ ఓ బి ఎస్ ఎన్.జ్యోతి, గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగినది.. ఈ గ్రామ సభలో ఐ సి ఆర్ పి సుమలత ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ అంటే నవధాన్యాలు 32 రకాల విత్తనాలు ఎకరాకు వేసుకోమని అలాగే కిచెన్ గార్డెన్ ప్రతి మహిళ కూడా వేయాలని మాట్లాడడం జరిగినది.. ప్రకృతి వ్యవసాయంలో ర్యాలీ ప్రకృతి వ్యవసాయంలోఉత్తమమహిళా రైతులను సన్మానించడం జరిగినది, ప్రతి రైతు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని తెలియజేయడం జరిగినది. ప్రకృతి వ్యవసాయంలో విత్తనం మొదలుకొని పంట తీసే వరకు ప్రకృతి వ్యవసాయం చేయాలని మరియు విత్తనసిద్ధి బీజామృతము ఘనజీవామృతం, ద్రవజీవామృతం, తెగులుకు అనేక రకాల ఆకులతో కషాయాలు తయారు చేసుకుని.. ప్రతి రైతు కూడా చేయాలని దీనివల్ల ప్రజలందరూ కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేస్తున్నాము.. ఈ ప్రక్రియలో ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయంలో మారాలని రైతులకు తెలియజేస్తున్నాము, ఎంఎస్ఓబి లు మాట్లాడుతూ మనం సంఘంలో ఉన్న సభ్యులందరికీ కూడా పెరటి తోటలో వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి మరియు ప్రతి ఒక్కరు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవాలని ఈ గ్రామసభలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. పి.కళావతి, వై.మోహన్, ఎం.చంగల్ రాయుడు, E.విజయకుమార్, సి.లక్ష్మీశ్రవాణి హెచ్ ఎన్ ఐ సి ఆర్ పి, టీ.సుభాషిణి పాల్గొనడం జరిగింది.

# మానవ సేవే మాధవ సేవా

- **ఏజెన్సీ డాక్టర్ అచ్యుత్ జనపరెడ్డి ను ట్విట్టర్ ద్వారా అభినందించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు**
- **మంచి పని చేసున్నావారికి ప్రోత్సాహం అవసరం!**



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 2**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అచ్యుత్ ను రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్వారు అభినందించారు. ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అకాల ప్రసవం కారణంగా మార్గమధ్యంలో ప్రసవం జరిపించి తల్లి బిడ్డను సురక్షితంగా రక్షించిన డాక్టర్ అచ్యుత్ సేవలను కొనియాడుతూ పలు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ లాంటి వైద్యులు సమాజానికి ఎంతో అవసరం ఇలా సేవా చేసే వైద్య సేవకులు గిరిజన ప్రాంతంలో ఎందురు ఉన్నారు. అంకిత భావం, మంచి మనస్సు, సేవతత్వం ఉన్నావాళ్లు మాత్రమే ప్రతికూ లపరిస్థితి లు అధికమించి ప్రజలకు సేవలు అందించ గలరు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన ఎక్స్ ఖాతాలో ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న డాక్టర్ అచ్యుత్ కు అభినందనలు. కొన్ని ప్రతికూల పరిస్థితులలో కూడా అంకితభావంతో సేవలందిస్తూ పవిత్రమైన వైద్య వృత్తికి వన్నె తెస్తున్న వైద్య సిబ్బందికి అభినందనలు అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

# ఆవుల సానీష్ 13వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 1**

రాయచోటి పట్టణం సాయి శుభ ఫంక్షన్ హాల్ అన్నమయ్య జిల్లా ఆదివారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం సాయి శుభ ఫంక్షన్ హాల్లో జరిగిన మోటకట్ల ఆవుల వెంకటరమణ మనవడు సానీష్ 13వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి కేక్ కట్ చేసి తినిపించి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు

# రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్.





**జనసముద్రం న్యూస్ జూన్ 1, మాచర్ల (బ్యూరో).**

పల్నాడు జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) ఆదేశాల మేరకు మాచర్ల మండలం నందు మాచర్లలోని షాప్ నెంబర్ 12 మరియు 20 మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ దుకాణాలలోనీ కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రేషన్ షాప్ వద్ద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మాచర్ల లోని చౌక దుకాణాలు దారులు వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ సరుకులను వారి ఇంటి పంపిణీ చేయాలి అని సూచించారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని , కార్డుదారులకు అందుబాటులో ఉండాలి అని సూచించారు. అనంతరం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం -ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి



పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలు నల్ల గొండు లక్ష్మీదేవి అన్నారు భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు తో కలిసి ఆమె రాచగుడిపల్లె రాచపల్లిలో ఆదివారం పేదలకు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 11 లక్షల టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ కు ఉచితంగా పంపిస్తున్నారు ఆంధ్ర రాష్ట్రంలో 1.46 కోట్ల రేషన్ కార్డుదారులు ఉన్నారన్నారు 4.24 కోట్ల లబ్ధిదారులు ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణ వీఆర్వో నిఖిత రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు



# సికిల్ సెల్ ఎనిమితో చిన్నారి మృతి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 2**

అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, చిట్టెంపాడు పంచాయతీకి చెందిన గోపవరం గ్రామంలో నివసించే దవల దారబాబు, దేవి దంపతులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వీరి చిన్న కుమార్తె దవల యోధశ్రీ(6) సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతూ నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించింది. అదే సమయంలో, వీరి పెద్ద కుమార్తె దవల భాగ్యశ్రీ కూడా ఇదే వ్యాధితో అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఈ దుర్ఘటన తల్లిదండ్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. చనిపోయిన కుమార్తె దగ్గర ఉండాలా, లేక చికిత్సలో ఉన్న కుమార్తెను ఆదుకోవాలా అనే దిగ్భ్రమలో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన గోపవరం గ్రామంలో విషాద వాతావరణాన్ని సృష్టించింది. ఈ కుటుంబం ఎదుర్కొంటున్న దుఃఖం అపారమైనది. ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు ఈ కుటుంబానికి ఆర్థిక మరియు వైద్య సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కొయ్యూరులోగాని, చింతపల్లిలోగాని సికిల్ సెల్ ఎనిమియా పరీక్షకేంద్రం ఏర్పాటుచేయండి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 2**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరు మండలంలో చాలా మంది పిల్లలు సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్నారని, చాలామందికి తమకు ఈ వ్యాధి ఉన్న విషయం తెలియదని వైసీపీ నాయకులు పెట్ల గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నిర్ధారణకు పరీక్షలు చేయించుకునే సౌకర్యం స్థానికంగా లేకపోవడం, పాడేరు వంటి దూరప్రాంతాలకు వెళ్లి రక్త పరీక్షలు కోసం రక్తం ఇచ్చి రిపోర్ట్ కోసం రెండు,మూడు సార్లు తిరగటం ఆర్థిక భారం కావడం,దూరం వంటి సమస్యలు ఆటంకాలుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో చాలామంది పరీక్షలు చేయించుకోలేక,ప్రభుత్వం అందించే సికిల్ సెల్ అనీమియా పెన్షన్‌ను కూడా కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చింతపల్లి లేదా కొయ్యూరులో సికిల్ సెల్ అనీమియా పరీక్షల కోసం మెడికల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని,ఉన్నంతధికారులైన కలెక్టర్ మరియు పీవో,అలాగే ప్రజాప్రతినిధులకు విన్నవించారు. దయచేసి మా గిరిజనుల ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆదుకోవాలని తెలియజేసారు..

# ఖాదర్బాషా మృతి చెందడం చాలా బాధాకరం

- **ఖాదర్ భాషా భౌతిక కాయానికి నివాళు లర్పించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి**



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 1:**

టిడిపి నాయకులు ఖాదర్బాషా మృతి చెందడం చాలా బాధాకరమని టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి రాయచోటి మండలం, కాటిమాయకుంట గ్రామపంచాయతీ, గుంటిమడుగు గ్రామంలో ఖాదర్బాషా భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్య రెడ్డి మాట్లాడుతూ.... ఖాదర్ బాషా పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారిని ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఖాదర్బాషా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని మౌర్యా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 1**

లక్కిరెడ్డిపల్లె మండలం లక్కిరెడ్డిపల్లె యూనిట్ లో ఆదివారం వివో1,4లలో ఖరీఫ్ 2025 అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయం గురించి, కేఎపి గురించి గ్రామలలో దండోరా వేయించి గ్రామ పెద్దలకు వివోఎ, వివో ఒబిలకు, లీడ్ ఫార్మర్స్ కు తెలియజేసి పకృతి వ్యవసాయ నినాదాలు చెప్పిస్తూ ర్యాలీ చేయడం జరిగింది. అలాగే మీటింగ్ ఏర్పాటు చేసుకొని పకృతి వ్యవసాయ రైతులను సన్మానించడం జరిగింది. రైతులందరూ పిఎండిఎస్ వేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాస్టర్ ట్రైనర్ ఎస్ వెంకటరమణ, డి ఎం ఎం టి సరస్వతి, ఐ సి ఆర్ పి, యూనిట్ ఇంచార్జ్ గంగిరెడ్డి, ఐ సి ఆర్ పి లు గణేష్, వీరారెడ్డి, అంజనమ్మ, ధనలక్ష్మి, డీన, వివో ఏ లు హిమబిందు, పద్మేష్, రైతులు పాల్గొనడం జరిగింది.

జనసముద్రం



## యువకుడిపై కొడవలితో దాడి



**చిలమత్తూరు జనసముద్రం న్యూస్ (జూన్ 01)**
మండల పరిదిలోని కొడికొండ చెక్పోస్ట్ వద్ద హిందూపురం వైపు వెళ్లేందుకు సిద్దంగా ఉన్న బస్సు ఎక్కబోతున్న యువకుడి అరుణ్ కుమార్ పై వెనుకవైపు నుండి కొడివలితో దాడి చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. అరుణ్ కుమార్ మొరంపల్లికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన క్రిష్టప్ప కు ఇతనికి పాత కక్షలు ఉన్నాయని ప్రాథమికంగా తెలిసినట్లు పోలీసులు తెలిపారు. క్రిష్టప్ప కుమారుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదానికి కారణం అరుణ్ కుమార్ అనే అనుమానం క్రిష్టప్పకు ఉండేదని దీంతో ఇరువురి మధ్య పాత పక్షలు ఉండేవన్నారు. ఈ పాత కక్ష నేపద్యంలో ఆదివారం క్రిష్టప్ప కొడవలితో వెనుక వైపు నుండి నరికేందుకు ప్రయత్నం చేశారు. కొడవలి దెబ్బ తలకు తగలడంతో తీవ్రంగా రక్త స్రావం అయింది. దీంతో గాయపడిన అరుణ్ కుమార్ ని అంబులెన్స్ సహాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నామని తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## ఉదయం, సాయంత్రం రేషన్ షాపుల్లో రేషన్ తీసుకోవచ్చు





**జనసముద్రంన్యూస్, జూన్ 1, మాచర్ల.**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని ప్రతి వార్డు లో రేషన్ షాప్ వారు ప్రతి రోజూ ఉదయం , సాయంత్రం రెండు పూటలా బియ్యం అందజేయుటకు ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉండేదరు .కావున ప్రతి వార్డులో ఏ షాప్ వారు అయిన 1వ తేది నుంచి 15 తేది వరకు బియ్యం తీసుకోవచ్చు అని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ మధార్ సాహెబ్ ,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.

## రేషన్ షాపును ప్రారంభించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి





- కార్డుదారులకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి
- వృద్ధులు, మహిళలకు రేషన్ పంపిణీ చేసిన మౌర్యా రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ జూన్ 1:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ఆదివారం లక్కిరెడ్డిపల్లెలోని కొత్త స్టేట్ బ్యాంకు వీధిలోని డీలర్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మాట్లాడుతూ.... రేషన్ షాపు డీలర్లు ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీకి సంబంధించి తూకంలో తేడాలు లేకుండా ఖచ్చితమైన తూకంతో బియ్యం ఇవ్వాలన్నారు. ఇక నుండి ప్రతి నెల 1 వతేదీ నుంచి 15 వరకు ప్రతి రోజు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఎఫ్.పి. షాప్ నెం. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా డిస్ప్లే చేయాలన్నారు. అనంతరం టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి మహిళలు, వృద్ధులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మౌర్యా రెడ్డితోపాటు మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, డాక్టర్ సిపి నాయక్, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటరమణ, ఓబులేసు, తహసిల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసిల్దార్ రెడ్డయ్య, డీలర్ అమీర్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల ఫంక్షన్ కి హాజరైన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 1:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి నాయకులు మౌర్యారెడ్డి ఆదివారం రాయచోటి పి సి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన డాక్టర్ రంజిత్ కుమార్ గారి కుమార్తె ఓనిలా ఫన్షన్ కి హాజరై ఆమెను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ కుమార్ టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి కి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి శశి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 1**
రాయచోటి పట్టణం కొత్తపేట అన్నమయ్య జిల్లా ఆదివారం రోజు రాయచోటి పట్టణం కొత్తపేట వాస్తవ్యులు పసుపులేటి రమణ కుమారుడు శశి మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## సోమవారం రెండవ తేదీన కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




- అర్జీలను meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు.....
- అర్జీల పై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు....
- ....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 01:**
ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 02న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార

## పేదలకు సక్రమంగా బియ్యం పంపిణీచ్చేయండి



**జనసముద్రం న్యూస్ పాలకొండ బ్యూరో. జూన్ 1**
పాలకొండ మండలం నందు తొమ్మిదో వార్డు లో ప్రభుత్వం రేషన్ షాపులు ప్రారంభించిన రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఆనాపు జవరాజు పాలకొండ నియోజవర్గం. పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా విమర్శలకు తావు లేకుండా అందించాలని అవునాపుగారు డీలర్లకు తెలిపారు గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకొని వచ్చి ప్రభుత్వం ఎంతో నష్టం కలిగించారని ఎండియు వాహనాలు ఇంటికి పోకుండా ఒక చోట ఇవ్వడం జరిగిందని వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తమకు వీలైన సమయంలో ఏ స్టోర్ వద్ద అయినా 1 తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 సరుకులు సులువుగా సరైన టో కంతో తీసుకువచ్చున్నారు అదేవిధంగా 65సంవత్సరాల పైబడిన వృద్ధులకు వికలాంగులకు ఎటువంటి ఆటంకం లేకుండా వా రింటీ వద్దకే డీలర్లు మూడు ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు గత ప్రభుత్వం ఒక్కో ఎం డి ఏ ఆపరేటర్ కు 21. 000 జీతాలు చెల్లించే వారిని దీనివల్ల ప్రభుత్వంపై ఏడాదికి రాష్ట్రవ్యాప్తంగా 233 కోట్ల భారం పడిందని ప్రజాధనం వృధా అ మాజీ చైర్మన్ ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ . శ్రీను. అవునా శంకర్రావు.. రాము. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయండి..



**జనసముద్రం న్యూస్, మాచర్ల (బ్యూరో) , జూన్ 1.**
మాచర్ల పట్టణం నందు 9,13,15,వార్డులో ప్రభుత్వ రేషన్ షాపులు ప్రారంభించి రేషన్ బియ్యం పంపిణీ చేసినా యాగంటి మల్లికార్జున రావు .మాచర్ల నియోజకవర్గం: : పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా విమర్శలకు తావు లేకుండా అందించాలని యాగంటి రేషన్ డీలర్లకు తెలిపారు... ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వానికి ఎంతో నష్టం కలిగించారని %వీణఖ% వాహనాలు ఇంటికి పోకుండా వీధిలో ఒక చోట ఇవ్వడం జరిగిందని, వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తమకు వీలైన సమయంలో ఏ స్టోర్ వద్ద అయినా 1 తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు సులువుగా సరైన తూకం తో తీసుకోవచ్చు అన్నారు అదేవిధంగా 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు వికలాంగులకు ఎటువంటి ఆటంకం కలవకుండా వారింటి వద్దకే డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఒక్కో ఎండీయూ ఆపరేటర్ కు 21,000 జీతాలు చెల్లించే వారిని దీనివల్ల ప్రభుత్వంపై ఏడాదికి రాష్ట్ర వ్యాప్తంగా 233 కోట్ల భారం పడిందని ప్రజాధనం వృధా అయ్యిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాపు డీలర్స్ . అనిల్ , నాగేశ్వరావు , మంజుల వెంకటేశ్వర్లు, బండ్ల శ్రీను,బండ్లబ్రహ్మం ,తిక్క కొండలు, గోలి వెంకటేశ్వర్లు, భవాని భాయ్,చెన్నకేశవ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వం...

- చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4 న వెన్నుపోటుదినం నిర్వహణ..
- వెన్నుపోటుదినంను విజయవంతం చేయాలి...
- రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయం లో వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు




**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 1**
రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్ ను వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో కలసి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలకు వెన్నుపోటు పొందించిందన్నారు.రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే రూ 1.50 లక్షల కోట్లు అప్పులు చేసినప్పటికీ,ఏ ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడం లేదని, అప్పులు చేసిన డబ్బులు ఎక్కడికి పోతున్నాయన్నారు. వైఎస్ఆర్ సిపి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 90 శాతం ఎన్నికల హామీలను అమలు పరచి ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిందన్నారు.వైఎస్ఆర్ సిపి నాయకులు మాట్లాడుతూ. జూన్ 4 న రాయచోటిలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సిపి శ్రేణులు కలసికట్టుగా విజయవంతం చేద్దామని కోరారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గపు నాయకులు, నియోజక వర్గంలోని అన్ని మండలాల వైఎస్ఆర్ సిపి కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్ పి టిసి లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీ లుతదితర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. 4వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కేంద్రమైన రాయచోటి లోని జిల్లా కలెక్టరేట్ ప్రధాన గేట్ దగ్గర నుంచి శాంతియుత నిరసన ర్యాలీగా వెళ్లి ,జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, రియాజ్, కొలిమి చాన్ బాష, అల్తాఫ్ , సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, అన్నా సలీం, గౌస్ ఖాన్ , మేధావుల ఫోరం నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, రియాజర్ రెహమాన్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారురెడ్డి, టౌన్ అధ్యక్షుడు యూసుఫ్ ఖాన్,అబుజర్, నవాజ్, జిఎండి ఇర్షాద్, జనతా బషీర్, అమీర్, బేపారి అసద్, నాగేంద్ర,ఖలీళ్,చిన్న సంజీవయ్య, యూత్ కొత్తపల్లె ఇంతియాజ్, మణికంటా రెడ్డి,గువ్వల జగదీష్, సుబ్బారెడ్డి,జూలూ,ఫైరోజ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది:గుడివాడ ఎమ్మెల్యే వెనీకండ్ల రాము..



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.01.**
రేషన్ దుకాణాల్లో నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే.... గత తుగ్లక్ ప్రభుత్వ పాలనలో ప్రజలు కష్టపడ్డారు... ఏడాదిలో గుడివాడ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు జరుగుతాయి... అవాంతరాలు ఎదురవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ మరియు రూరల్ మండలాల్లోనీ రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఉదయం ప్రారంభించారు. ముందుగా గుడివాడ పట్టణంలోని 15వ వార్డు గుడ్ మేన్ పేటలోని ఐదో నెంబర్ రేషన్ దుకాణంలో సరుకులు పంపిణీ ప్రారంభించారు. అనంతరం రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలోని 26వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము లబ్ధిదారులకు సరుకులు అందించారు. ఆయా ప్రాంతాల్లో అధికారులు, కూటమి నేతలతో కలిసి 60 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.... రేషన్ సరుకుల పంపిణీలో ఇబ్బందులు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడ్ మేన్ పేటలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు... లబ్ధిదారులకు అందుబాటులో ఉండే విధంగా రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమనీ హర్షం వ్యక్తం చేశారు. ప్రతికూలతలు ఎదురవుతున్న సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా లబ్ధిదారులకు హక్కుగా ఒకటో తేదీ కల్లా పెన్షన్ నగదు అందిస్తున్నామన్నారు. హామీల అమల్లో భాగంగా త్వరలో తల్లికి వందనం పథకం కూడా మొదలు కాబోతుందని ఎమ్మెల్యే రాము తెలిపారు. గత తుగ్లక్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని.... ప్రజల మంచి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. ఏడాది కూటమీ ప్రభుత్వ పాలనలో గుడివాడలో అనేక ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, రాబోవు రోజుల్లో సమస్య ఉన్న ఒకటి రెండు చోట్ల కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యి, అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. రాబోవు ఏడాదిలో గుడివాడ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. రేషన్ సరుకుల పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని.... నిబంధనలు అతిక్రమించేలా డీలర్లు ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మండల టిడిపి నాయకులు కర్రే వెంకటగిరి,జనసేన నాయకులు సాయన రాజేష్, గుడివాడ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్ మోహన్ రావు, కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబయ్య,మెరుగు మొజేష్,షేక్ ఇబ్రహీం, సయ్యద్ జబీన్,మహమ్మద్ రఫీ, రబ్బాని,వేసపోగు ఇమ్మానుయేలు,అద్దంకి కమల, అల్లాడ శ్రీనివాస్, మరీదు రోహిణి, ఐదో నెంబర్ రేషన్ డీలర్ టంకాల మాధవి, 26 నెంబర్ రేషన్ డీలర్ కర్రే సుధీర్,రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త మురళి, గుడివాడ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, ఆర్ ఐ నాగబాబు, బిల్లపాడు టిడిపి నాయకులు తాళ్లూరి పెద్ద నాగేశ్వరరావు, నిమ్మగడ్డ శాస్త్రులు,జి. వీర నాంచారయ్య, మెండు జోజి బాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.